# ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన అధికారులు

**-సమస్య పరిష్కారంతో ప్రజల్లో ఆనందం -**

**- రిపోర్టర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు**

బోయిన్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి): ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రాంతంలో కొంతకాలంగా పేరుకుపోయిన చెత్త, అస్వచ్ఛత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ సమస్యను ప్రజా జ్యోతి ప్రతినిధి వెలుగులోకి తీసుకురావడతో అధికాం౦లు స్పందించి, వెంటనే పారిశుధ్య సిబ్బందిని పంపించి చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.సమస్య పరిష్కారంతో స్థానికులు ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ,


ప్రజాజ్యోతి

25 Apr 2026 - Page 9

రోడ్డుమధ్య చెత్త గుట్టలు... పశువుల ఆహారంగా మారిన వ్యర్థా

-హస్మత్ పేట్, కంటోన్మెంట్ పరిధిలో దుబాయ్ గేట్ వద్ద దారుణ పరిస్థితి -- ప్రజల్లో ఆందోళన


ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ఆదివారం 26, ఏప్రిల్ 2026 www.prajajyothinews.com పేజీలు :10




# రెండు కోట్ల 1 5 లక్షలతో..

# అభివృద్ధి పనులు

**-దండుమైలారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**-మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**- నియోజకవర్గం అభివృద్ధి మా లక్ష్యం: ఎమ్మెల్యే**

ఇబ్రహీంపట్నం 25 ఏప్రిల్ ప్రజాజ్యోతి: అభివృద్ధి జోరు.. రూ.2 కోట్ల15 లక్షలతో, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం నమోదు అయ్యింది.రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో రూ.2 కోట్ల 15 లక్షలతో నెర్రపల్లి, దండుమైలారం, ముక్కునూర్, పోల్కంపల్లి గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యా, వైద్యం మౌలిక వసతుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ... దండుమైలారంలో ఏర్పాటుచేసిన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కావలసిన వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో వడ్ల బస్తాల తూకంలో అవకతవకలు జరగవద్దంటూ, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని సెంటర్ నిర్వాహకులకు హెచ్చరించారు

# సర్కార్ స్థలాలు కబ్జా చేస్తే కటాకటాలపాలే

**--శామీర్ పేట్ తహసీల్దార్ సుచరిత**

**-రూ. 50కోట్ల విలువైన 17 ఎకరాల 23 గుంటల భూమిని కాపాడిన రెవిన్యూ అధికారులు**



# కాలనీల అభివృద్ధి నీటి సంరక్షణపై సైబరాబాద్ మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశం

**-మున్సిపల్ కమిషనర్ శ్రీజన, జోనల కమిషనర్ హేమంత్ బోర్కడే**



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): సైబరాబాద్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శనివారం మున్సిపల్ కమీషనర్ శ్రీజన,జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ఇతర ఉన్నతాధికారులతో కలిసి వివిధ కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు...నీటి పొదుపు - ఇంకుడు గుంతల నిర్మాణం: రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృధాను అరికట్టాలని అధికారుల కోరారు.ప్రతి ఇంట్లో కాలనీ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూగర్భ జల మట్టం పెరుగుతుందని, భవిష్యత్తులో

# జనగణనలో భాగంగా రేపటి నుంచి సెల్ఫ్-ఎన్యుమరేషన్




శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): జనగణన-2027లో భాగంగా తెలంగాణ రేపటి నుంచి సెల్ఫ్-ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభం కానున్నట్టు డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, తెలంగాణ డైరెక్టర్ శ్రీమతి భారతీ హోళికెరి తెలిపారు. సెల్ఫ్-ఎన్యుమరేషన్ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడారు.ఈసారి జరుగుతున్న జనగణన ప్రాముఖ్యతను శ్రీమతి భారతీ హోళికెరి వివరిస్తూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జనగణన అని పేర్కొన్నారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న తొలి జనగణన కూడా ఇదేనని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారి కులగణన జరుగుతుండటం కూడా ఈసారి జనగణనలో ప్రత్యేకమని పేర్కొన్నారు. ముఖ్యంగా మొదటిసారిగా జనగణన ప్రక్రియలో ఈసారి సెల్ఫ్-ఎన్యుమరేషన్ ప్రక్రియ

# కాలనీల అభివృద్ధి నీటి సంరక్షణపై సైబరాబాద్ మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశం

## -మున్సిపల్ కమిషనర్ శ్రీజన, జోనల కమిషనర్ హేమంత్ బోర్కడే



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శనివారం మున్సిపల్ కమీషనర్ శ్రీజన,జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ఇతర ఉన్నతాధికారులతో కలిసి వివిధ కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు... నీటి పొదుపు – ఇంకుడు గుంతల నిర్మాణం: రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృధాను అరికట్టాలని అధికారుల కోరారు. ప్రతి ఇంట్లో కాలనీ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూగర్భ జల మట్టం పెరుగుతుందని, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఉండదని వివరించారు. పార్కుల అభివృద్ధి: కాలనీలలోని పార్కులను సుందరీకరించడంతో పాటు, పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కులలో వాకింగ్ ట్రాక్‌లు,పిల్లల ఆటస్థలాలు మరియు సరైన లైటింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలని కాలనీ అసోసియేషన్లకు సూచించారు. పరిశుభ్రత వ్యర్థాల నిర్వహణ: చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా,తడి–పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. కాలనీలను జీరో వేస్ట్ జోన్లుగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. కాలనీ అసోసియేషన్ల భాగస్వామ్యం: స్థానిక సమస్యల పరిష్కారంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు క్రియాశీలక పాత్ర పోషించాలని, అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కాలనీల అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు,సర్కిల్ స్థాయి అధికారులు మరియు వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు

## - అలరించిన కూచిపూడి నృత్యం




**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో శనివారం లతా కూచిపూడి నృత్యాలయా డాక్టర్ మధు లత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మూషిక వాహన, వినాయక కౌతం, అన్నమాచార్య కీర్తన, రామదాసు కీర్తన, శృంగార లహరి, అయిగిరినందిని, భావములోన, రామచంద్రాయ జనక, స్వాగతం, శివాష్టకం, వాసుదేవ కమలాసన మొదలైన అంశాలను కళాకారులూ శ్రీవర్షిణి, తన్వి రెడ్డి, అధ్య, శ్రీ వర్ణ, దీత్య, శివమొహిత, శ్రీనిక, కనిష్క, రుద్రాంశ, శ్వేతా, యశ్విత, చిరస్వీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన అధికారులు

## సమస్య పరిష్కారంతో ప్రజల్లో ఆనందం -
## - రిపోర్టర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు


ప్రజాజ్యోతి

25 Apr 2026 - Page 9

రోడ్డుమధ్య చెత్త గుట్టలు... పశువుల ఆహారంగా మారిన వ్యర్థాలు

-హస్మత్‌పేట్, కంటోన్మెంట్ పరిధిలో దుబాయ్ గేట్ వద్ద దారుణ పరిస్థితి --ప్రజల్లో ఆందోళన



**బోయిన్‌పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన వార్తకు స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతంలో కొంతకాలంగా పేరుకుపోయిన చెత్త, అస్వచ్ఛత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రజా జ్యోతి ప్రతినిధి వెలుగులోకి తీసుకురావడంతో అధికాం౦లు స్పందించి, వెంటనే పారిశుధ్య సిబ్బందిని పంపించి చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. సమస్య పరిష్కారంతో స్థానికులు ఉపశమనం పొందారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ, తమ సమస్యను పట్టించుకుని వార్తగా ప్రచురించిన ప్రజా జ్యోతి రిపోర్టర్‌కు, వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న అధికారులకు హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమస్యలపై తక్షణ స్పందన ఇచ్చి పరిష్కారం చూపాలని అధికారులు ముందుకు రావడం అభినందనీయమని ప్రజలు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# శిల్పారామములో నృత్య సమ్మేళనం నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** కందుల కూచిపూడి నాట్యాలయం శిల్పారామం ఆధ్వర్యంలో నృత్య సమ్మేళనం -- 2026 శనివారం అంఫిథియేటర్ లో రెండు రోజుల ఉత్సవం ఘనంగా ముగిసింది. భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించే అద్భుత సాంస్కృతిక మహోత్సవం లో రెండవ రోజు కుమారి దివిజ కుమారి వైష్ణవి కూచిపూడి నృత్యం,బెంగళూరు నుండి విచ్చేసిన మొహినియాట్టం కళాకారిణి డాక్టర్ హనీ ఉన్నికృష్ణన్, ఇంఫాల్ నుండి విచ్చేసిన మణిపురి కళాకారులూ గోపాల్ సింగ్,ఝార్ఖండ్ నుండి విచ్చేసిన కథక్ కళాకారులూ త్వరిత సర్కార్ రవి ఇందిరా పరాశరం శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. రెండు రోజుల ఉతసవం లో దేశం నలుమూలల నుండి వచ్చిన ప్రతిభావంతులైన కళాకారులు పాల్గొనడం తమ అద్భుత నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. భారతీయ శాస్త్రీయ నృత్యరూపాలు ఈ వేదికపై సజీవంగా ఆవిష్కృతం చేశారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గురువులు పసుమర్తి శేషు బాబు,వేదాంతం విదుమౌళి,కుమారి కొక విజయలక్ష్మి, మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీ మధుసూదన్,ఇందిరా పరాశరం లు విచ్చేసి కళాకారులను అభినందించారు. ఈ నృత్య సమ్మేళనం యువ కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే వేదికగా నిలవడంతో పాటు, భారతీయ నాట్య సంప్రదాయాల పరిరక్షణకు ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ఈ సందర్భంగా కందుల కూచిపూడి నాట్యాలయం వ్యవస్థాపక అధ్యక్షులు గురు రవి కూచిపూడి మాట్లాడుతూ... ఈ నృత్య సమ్మేళనాన్ని నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ మహోత్సవానికి సహకారం అందించి, ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వేదికను అందించిన శిల్పారామం యాజమాన్యానికి మరియు తోటి కళాకారులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.



# అల్వాల్‌లో ఘనంగా “కాక కేఫ్” ప్రారంభం

## యువ వ్యాపారులకు ప్రోత్సాహం అవసరం -- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** అల్వాల్ రిట్రీట్ కాలనీ ప్రధాన రహదారి సమీపంలో నూతనంగా ఏర్పాటైన “కాక కేఫ్”ను శనివారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కేఫ్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో ముందుకు రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి చిన్నతరహా వ్యాపారాలు స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. కొత్తగా ప్రారంభించిన “కాక కేఫ్” మంచి సేవలతో ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. కేఫ్ నిర్వాహకులు వినోద్ కుమార్, నరేందర్‌లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి, వారి వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల అంజయ్య, శివ గౌడ్, శ్రీధర్ గౌడ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శరణ్ గిరి, యాదగిరి గౌడ్, సురేష్, సెంథిల్, ప్రేమ్, సాజిద్, రాజేందర్, అంజయ్య, నర్సింగ్ రావు, ప్రేమ్ కుమార్, రెహ్మత్ ఖాన్, లోకేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అలాగే నిర్వాహకుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహ వాతావరణంలో కొనసాగింది.

# జెడ్పి రోడ్డులో ర్యాంప్ లను మెట్లను తొలగించడం బిజెపి పార్టీ ఖండిస్తుంది.

## హస్తినాపురం డివిజన్ అధ్యక్షులు ఎరుకుల మల్లేష్ గౌడ్

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** శనివారం హస్తినాపురం డివిజన్ లో ఉన్న జెడ్పి రోడ్డులో మున్సిపల్ అధికారులు ప్రజలకు మరియు వ్యాపార సముదాయాల యజమానులకు ఎటువంటి సమాచారం లేకుండా ఇష్టానుసారము ర్యాపులను, మెట్లను తొలగించడం బాధాకరం, ఇప్పటికే జెడ్పి రోడ్డులో వ్యాపారాలు ముఖ్యంగా హోటల్స్ నష్టాల్లో నడుస్తా ఉన్నాయి. మరింత నష్టాల్లోకి తోసి వేయబడ్డారు, మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ నిర్మూలన కోసం తక్షణమే జడ్పీ రోడ్డులోని నిర్వహిస్తున్నటువంటి వారంతపు కూరగాయల సంతలను మెయిన్ రోడ్ నుండి ప్రభుత్వ స్థలాలలోకి మరియు కాలనీలలోకి మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తా ఉన్నారు. ట్రాఫిక్ నివారణకు కంటే తుడుపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారాలు చేయాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో డివిజన్ జనరల్ సెక్రెటరీ గౌని వెంకటేష్ గౌడ్, సి మురళీధర్ రెడ్డి, మరి కాలనీవాసులు కొంగర బుచ్చిరెడ్డి డివిజన్ ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి పాల్గొనడం జరిగింది.



# హస్మత్‌పేట్‌లో హెచ్ పి వి టీకా కార్యక్రమం

### ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** గర్భాశయ క్యాన్సర్ నివారణకు మహిళల్లో అవగాహన పెంపొందించేందుకు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యు పి హెచ్ సి) ఆధ్వర్యంలో హస్మత్‌పేట్ 264 డివిజన్‌లోని మోడల్ మార్కెట్ వద్ద శనివారం హెచ్ పి వి టీకా కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 11 నుంచి 20 తేది మధ్య జన్మించిన బాలికలకు ఈ టీకా అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై, యు పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజా కెన్నెడీతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గర్భాశయ క్యాన్సర్‌పై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా వారు వివరించారు. కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన 20 మందికి పైగా బాలికలకు హెచ్ పి వి టీకా ఇచ్చారు. ఆసుపత్రి సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, ఫార్మసీ ఆఫీసర్ కె. ప్రబంధ, ల్యాబ్ టెక్నీషియన్ కీర్తి, అకౌంటెంట్ సునీల్ రాజ్‌తో పాటు సరిత, స్రవంతి, సంధ్యారాణి, జ్యోతి, మంజుల, ఉమారాణి, సుమలత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, గడ్డం నర్సింగ్ రావు, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి పాల్గొని టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హస్మత్‌పేట్‌లో మొబైల్ పేలుడు.. దంపతులకు గాయాలు

### పరామర్శించిన మాజీ కార్పొరేటర్ ముద్దం



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ 264వ డివిజన్ పరిధిలోని లైన్స్మన్ కాలనీలో ఉన్న ట్రినీ ట్రాన్ టవర్స్‌లో శనివారం ఉదయం మొబైల్ ఫోన్ ఛార్జింగ్ చేస్తున్న సమయంలో ఆకస్మికంగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో యూనుస్ కుటుంబానికి చెందిన దంపతులు గాయపడ్డారు. పేలుడు శబ్దం వినిపించడంతో స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# చిన్నచెరువు సుదరీకరణ పనుల శాంక్షన్ కోసం మరోసారి హైడ్రా కమీషనర్ రంగనాధ్‌ను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** రామంతపూర్ చిన్న చెరువు సుందరీకరణ పనుల సాంక్షన్ కోసం హైడ్రా కమిషనర్ రంగనాథుడు కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ చెరువుల సుందరీకరణ చేయాలనీ, ప్రజలను ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే నిర్ణయంతో, చెరువులను అభివృద్ధి పరచాలన్నారు చెరువుల వద్ద ప్రజలు సాయంకాలంతో పాటు సెలవురోజులలో వచ్చి గడిపేందుకు అవసరమైన వసతులు కల్పించాలని చెరువులవద్ద కట్ట విస్తరణ గ్రీనరీ లైటింగ్ బెంచిలు పూల మొక్కలు ఏర్పాటు చేసి అంత పచ్చగా ఉండేలా సుదరీకరణ చేపట్టాలన్నారు రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ చిన్నచెరువు సుదరీకరణ పనులు శాంక్షన్ కోసం ఎమ్మెల్యే హైడ్రా కమీషనర్ ను కలిసి పనులు ప్రారంభించాలని కోరారు హైడ్రా కమీషనర్ రంగనాథ్ సానుకూలనుగా స్పందించి సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# ఎంఎంసీ ఆధ్వర్యంలో ప్రారంభమైన సమ్మర్ కోచింగ్ క్యాంప్

### విద్యార్థులు క్రీడల్లో రాణించాలి
### మైదానాలు, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యం
### ఎంఎంసీ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి




**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** నగరంలోని విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడల్లో రాణించాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ - 2026 ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాల్లో బలోపేతం చేయడం, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు ఉపయోగించే మైదానాలు, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా పూర్తి సహకారం అందిస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 25 నుంచి మే 31 వరకు



ఎంఎంసీ పరిధిలోని మూడు జోన్లలో ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మొత్తం 200 కేంద్రాల్లో 42 క్రీడాంశాల్లో శిక్షణ ఇవ్వబడుతుందని. అంతేకాకుండా ఇంటర్-సెంటర్, ఇంటర్-జోన్ పోటీలు కూడా నిర్వహించబడుతాయని స్పష్టం చేశారు కార్యక్రమంలో కోచ్‌లు క్రీడా మైదానాలు, నాణ్యమైన క్రీడా పరికరాలు, మెరుగైన మౌలిక వసతుల అవసరాన్ని ప్రస్తావించగా కమిషనర్ సానుకూలంగా స్పందించి క్రీడలకు సంబంధించిన సమస్యలను సర్కిల్ వారీగా గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తక్షణ అవసరాలకు తాత్కాలికంగా పరికరాల ఏర్పాటు, దీర్ఘకాలికంగా శాశ్వత పరిష్కారాల కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్‌లను సన్మానించగా జాతీయ స్థాయి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు వివిధ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి ఆకట్టుకున్నారుఈ కార్ర్యమంలో జోనల్ కమిషనర్ రాధికా గుప్త, డిప్యూటీ కమిషనర్ శైలజ, గేమ్స్ ఇన్‌స్పెక్టర్, వివిధ క్రీడల కోచ్‌లు హాజరయ్యారు.

# అల్వాల్‌లో చలివేంద్రాలతో చల్లని ఉపశమనం

### వేసవి తీవ్రతను ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు -- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** అల్వాల్‌లో వేసవి తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించేందుకు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. పాదాచారులు, దినసరి కూలీలు, కార్మికులు మరియు సామాన్య ప్రజలు దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అల్వాల్ పరిధిలో పలు ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి శనివారం ఆయన ప్రారంభించారు. ప్రత్యేకంగా వెంకట్రావు విగ్రహం వద్ద లక్ష్మి కళామందిర్ థియేటర్ సమీపంలో, అలాగే ఓల్డ్ అల్వాల్‌లో లేబర్ అడ్డా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ చలివేంద్రాల ద్వారా ప్రయాణికులు, రోజువారీ కూలీలు మరియు స్థానికులకు ఉచితంగా తాగునీరు అందుబాటులోకి రావడంతో తీవ్ర ఎండల్లో కొంత ఉపశమనం లభిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల కల్పనలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వేసవి కాలంలో నీటి కొరత, అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇలాంటి సేవా



కార్యక్రమాలు మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. చలివేంద్రాల ఏర్పాటు కోసం సహకరించిన మాజీ కార్పొరేటర్ శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. స్థానిక ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల అంజయ్య, శివ గౌడ్, శ్రీధర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, శరణ్ గిరి, యాదగిరి గౌడ్, సురేష్, సెంథిల్, ప్రేమ్, సాజిద్, రాజేందర్, అంజయ్య, నర్సింగ్ రావు, ప్రేమ్ కుమార్, రెహ్మత్ ఖాన్, లోకేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెండు కోట్ల 15 లక్షలతో అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే రంగారెడ్డి

### -దండుమైలారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
### -మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
### - నియోజకవర్గం అభివృద్ధి మా లక్ష్యం: ఎమ్మెల్యే





**ఇబ్రహీంపట్నం 25 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** అభివృద్ధి జోరు.. రూ. 2 కోట్ల15 లక్షలతో, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం నమోదు అయ్యింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో రూ. 2 కోట్ల 15 లక్షలతో నెర్రపల్లి, దండుమైలారం, ముక్కునూర్, పోల్కంపల్లి గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యా, వైద్యం మౌలిక వసతుల అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం మండలంలోని దండుమైలారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ... దండుమైలారంలో ఏర్పాటుచేసిన ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు కావలసిన వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో వడ్ల బస్తాల తూకంలో అవకతవకలు జరగవద్దంటూ, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని సెంటర్ నిర్వాహకులకు హెచ్చరించారు. ఇబ్రహీంపట్నం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ సంకల్పమని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భారీ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు మండల రూపురేఖలను మార్చనున్నాయని అన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈసీ శేఖర్ మామ, ముత్యాల రాజశేఖర్ రావు, మంకాల దాసు, ఏఎంసి వైస్ చైర్మన్ కర్ణాకర్, డైరెక్టర్లు, ఎంపిఓ విద్యాదరి, విద్యుత్ అధికారి సీతారాం ఇతర సిబ్బంది, ఎసిపి రాజు, సిఐ మహేందర్ రెడ్డి,పలు శాఖల అధికారులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు, పలు గ్రామాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి ఉదార విరాళాలు

### చెక్కుల రూపంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు అందజేసిన భక్తులు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రాంతంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి కోసం భక్తులు పెద్దఎత్తున విరాళాలు అందజేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఈ విరాళాల చెక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ కుటుంబాలు తమ భక్తిని చాటుతూ క్రింది విధంగా విరాళాలు అందజేశారు. విజ్ఞానపురి కాలనీకి చెందిన పి. రాజేష్ కుమార్ రెడ్డి, పి. వినీత దంపతులు రూ. 5,01,116 (ఐదు లక్షల ఒక వెయ్యి నూట పదహారు), కూకట్‌పల్లి వాసులు కంచనపల్లి నాగరాజు, పల్లవి దంపతులు రూ. 1,16,000 (లక్ష పదహారు వేలు) ఎస్. పవన్ కుమార్, శాలిని దంపతులు రూ. 1,01,116 (లక్ష ఒక వెయ్యి నూట పదహారు) చౌదరి సూర్యారావు, సులోచన దంపతులు రూ. 50,116 (యాభై వేల నూట పదహారు) ఎన్. శ్రీనివాసరావు (చిన్న తులసి) కి కూడా



విరాళం అందజేశారు. ఈ విరాళాలను దేవస్థానం అభివృద్ధి, సదుపాయాల విస్తరణ, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, భక్తుల సహకారం దేవాలయ అభివృద్ధికి ఎంతో అవసరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు.

# గంటల వ్యవధిలోనే తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

### -ఆనందభాష్పాలతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన బాలుడి తల్లిదండ్రులు





**బాలానగర్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ఆడుకుంటూ వెళ్ళి దారి తప్పిన ఓ రెండేళ్ల చిన్నారిని, పోలీసులు అత్యంత వేగంగా స్పందించి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. మానవత్వంతో స్పందించిన స్థానికులు, సాంకేతికతను జోడించిన పోలీస్ కానిస్టేబుల్ ఖదీర్, హెచ్ జి రత్నంల కృషితో ఒక కుటుంబంలో మళ్ళీ చిరునవ్వులు పూశాయి. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గురుమూర్తి నగర్‌కు చెందిన చామంతి మహేందర్ కుమారుడు హేమేష్ (2 ఏళ్లు), శనివారం స్థానిక స్నేహితులతో ఆడుకుంటూ ఇంటి నుండి బయటకు వచ్చాడు. దారి తెలియక ఆదర్శనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్న బాలుడు, అడ్రస్ తెలియక దిక్కుతోచని స్థితిలో అటూ ఇటూ తిరుగుతూ కనిపించాడు. బాలుడిని గమనించిన స్థానికులు వెంటనే 'డయల్ 100' ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన బాలానగర్ సిఐ నర్సింహా రాజు సిబ్బంది, బాలుడి ఫోటోను స్థానిక వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి గాలింపు చేపట్టారు. వాట్సాప్ సందేశాన్ని చూసిన గురుమూర్తి నగర్ వాసులు, బాలుడి తండ్రి మహేందర్‌కు సమాచారం అందించారు. వెంటనే పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న తండ్రికి, అన్ని వివరాలు ఆరా తీసిన అనంతరం సిఐ నర్సింహా రాజు బాలుడిని అప్పగించారు. కుమారుడిని సురక్షితంగా చూసుకున్న తల్లిదండ్రులు ఆనంద బాష్పాలతో పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. బాలానగర్ పోలీసుల సాంకేతిక పరిజ్ఞానం, వేగవంతమైన చర్యలపై స్థానిక సంక్షేమ సంఘ సభ్యుల ప్రశంసలతో వెలువెత్తాయి.

# ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో ఆల్ ఇన్ బిజినెస్ షార్ట్ టర్మ్ సర్టిఫికెట్ కోర్స్ విజయవంతం

**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగం కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆ× ఇఅ దీబంఱఅవంం" షార్ట్ టర్మ్ సర్టిఫికెట్ కోర్స్ విజయవంతంగా ముగిసింది ఈ కోర్స్ ద్వారా విద్యార్థులు కృత్రిమ మేధస్సు వ్యాపార రంగంలో వినియోగం, డేటా విశ్లేషణ, డిజిటల్ మార్కెటింగ్‌లో ఆ× పాత్ర, స్మార్ట్ ఆటోమేషన్ తాజా సాంకేతిక పరిణామాలు వంటి అంశాలపై అవగాహన పొందారు కోర్స్ సమన్వయకర్తలుగా డా. సిహెచ్. సత్యనారాయణ (వాణిజ్య శాస్త్ర విభాగం) డా. ఎస్. యమునా రాణి (కంప్యూటర్ సైన్స్ విభాగం) వ్యవహరించారు. తరగతులను సిహెచ్. సూరజ్, ఎం. స్రవంతి, ఎల్. అనూష తదితర అధ్యాపకులు నిర్వహించి, విద్యార్థులకు ప్రాక్టికల్ డెమోస్, కేస్ స్టడీస్, మరియు ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా శిక్షణ అందించారు కోర్స్ ముగింపు సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ విద్యార్థులను అభినందిస్తూ, "ఇలాంటి కోర్సులు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తాయి. ఆ× అనేది భవిష్యత్తు వ్యాపార రంగానికి మార్గదర్శి. ఈ కోర్స్ ద్వారా మీరు పొందిన జ్ఞానం మీ కెరీర్‌లో కొత్త అవకాశాలను తెరుస్తుంది" అని అన్నారు. తరువాత కోర్స్



పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయ బడగా, విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ కోర్స్ ద్వారా ప్రాక్టికల్ నైపుణ్యాలు సాంకేతిక ఆత్మవిశ్వాసం పెరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.గీత, డా.జి.తిరుపతయ్య, జె.విశ్వనాథ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్.చంద్రసాగర్, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇతర విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ లో 36 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

### -యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను పూర్తిచేసిన కార్పొరేటర్ బన్నాల గీతా ను అభినందించిన బీరప్పగడ్డ బస్తీవాసులు,
### -మాట ఇచ్చా ... రోడ్డు పని... పూర్తి చేయించి చూపించా... మాజీ కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** బీరప్ప గడ్డ తేనె లక్ష్మీనరసింహా ఆలయం నుండి బ్యాంక్ కాలనీ పార్క్ వరకు సుమారు లక్షల 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, శనివారం ఉదయం 5 గంటల నుండి రోడ్డు పనులను ప్రారంభమయ్యాయి, కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో కచ్చితంగా పనులను పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డు పనులు జరిగే సమయంలో ప్రజలకు కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని, ఈనెల 30 తారీఖున తేనె



లక్ష్మీనరసింహాస్వామి కళ్యాణ మహోత్సవం ఉన్న నేపథ్యంలో కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు రోడ్డు పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు చేపట్టామని అన్నారు, యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను పూర్తిచేసిన కాంట్రాక్టర్ ని అభినందించిన కార్పొరేటర్ బన్నాల, కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, ఏదుల్ల కొండల్ రెడ్డి, బింగి శ్రీనివాస్, గోవు ఆనంద్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఇంద్రసేనారెడ్డి, బాలకృష్ణ గౌడ్ ,శ్యామ్ ,బంటి గౌడ్, బీరప్ప గడ్డ బాలు, మైసలు, బొమాక్ శ్రీనివాస్, మొతుకుపల్లి రాజు , బస్తీ మహిళలు మొదలగువారు పాల్గొన్నారు

# ఎర్లీ బర్డ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి...5% రాయితీ పొందండి

### - ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం అందిస్తున్న ఎర్లీ బర్డ్ పథకం కింద ఆస్తి పన్నుపై 5% ప్రత్యేక రాయితీ లభిస్తున్నదని, ఈ గొప్ప అవకాశాన్ని ప్రజలు తప్పక వినియోగించుకోవాలని ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు. ఈ రాయితీ కింద కింది డివిజన్ల పన్ను చెల్లింపుదారులు లాభపడ వచ్చు: హైదర్ నగర్, భాగ్యనగర్, శంషిగూడ, ఆల్విన్ కాలనీ, వివేకానంద నగర్, వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలో ఎర్లీ బర్డ్ పథకం లక్ష్యం రూ. 30 కోట్లు కాగా, ఇప్పటికే రూ. 15 కోట్లు వసూలు కావడం విశేషం. ప్రజల సహకారం వల్ల మంచి స్పందన లభిస్తున్నదని అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక రాయితీ పొందడానికి ఈ నెల 30వ తేదీ చివరి గడువు మాత్రమే కాబట్టి, పన్ను చెల్లింపుదారులు ఆలస్యం చేయకుండా వెంటనే తమ ఆస్తి పన్నులు చెల్లించి 5% రాయితీ ప్రయోజనం పొందండి. "ప్రతి పౌరుడు తన బాధ్యతగా పన్ను చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలి" అని డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పిలుపునిచ్చారు.



# స్వాన్ లేక్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఖైతలపూర్ డివిజన్ పరిధిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీ యొక్క నూతన కార్యవర్గ సభ్యులు టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి పలు సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీని సందర్శించి అసోసియేషన్ సభ్యులతో పాటు సమస్యలను శనివారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు నాల వెడల్పు, రిటైనింగ్ వాల్ సమస్య, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ లైన్ సమస్యలు బండి రమేష్ దృష్టికి తేవడంతో, తక్షణమే స్పందించిన ఆయన పరిష్కారం అయ్యే విధంగా సంబంధిత అధికారులకు మార్గదర్శకత్వం సూచించారు. భవిష్యత్తులో కూడా స్వాన్ లేక్ నివాసితులకు ఎటువంటి సమస్య వచ్చినా తక్షణమే వచ్చి పరిష్కార మార్గం చూపుతానని అసోసియేషన్ సభ్యులకు తెలపారు.

# బోయినపల్లిలో వ్యక్తి ఆత్మహత్య

**బోయినపల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** భార్యతో దూరంగా ఉంటున్న ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీనగర్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం బాపూజీనగర్ ఎస్‌టిహోస్టల్ సమీపంలో నివాసం ఉంటున్న తాళ్లగడ్డ నర్సింహా రెడ్డి (55) రోజువారీ కూలీగా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. కుటుంబ కలహాల కారణంగా గత రెండేళ్లుగా భార్యతో



విడిగా ఉంటున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య రామోజీ ఫిల్మ్ సిటీ వద్ద పిల్లలతో నివసిస్తుండగా, నర్సింహా రెడ్డి బోయినపల్లిలో మరో మహిళతో ఉంటున్నాడు. ఇటీవల ఆ మహిళ కూడా వెళ్లిపోయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఏమి జరిగిందో తెలియరాలేదు గానీ, శనివారం ఉదయం ఇంట్లో ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కేటీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

**నియోజకవర్గంలోని తాజా రాజకీయాలపై చర్చ**

**ఈ సందర్భంగా తిరుపతి ప్రసాదం అందజేత**

**ప్రతిభ కనబరించిన విద్యార్థులకి కేటీఆర్ తో కలిసి చిర్రా రవీందర్ యాదవ్ సన్మానం**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ కార్యక్రమల అమలు తీరును కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ ను కేటీఆర్ అభినదించారు. అనంతరం కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ తిరుపతి శ్రీవారి ప్రసాదంను అందించారు. అలాగే ప్రతిభ కనబరించిన పలువురు విద్యార్థులకి కేటీఆర్ తో కలిసి చిర్రా రవీందర్ యాదవ్ సన్మానించారు.

## మండుతున్న ఎండలకు మానవాళియే కారణం

**- బక్కని నర్సింహులు, రాజేంద్ర పల్నాటి**



**హైదరాబాద్ :** మండుతున్న ఎండలలో బాటసారుల దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు అన్నారు. శనివారం యూత్ ఫర్ యాంటీ కరప్షన్, ముందడుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమాజిగూడలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మండుతున్న ఎండలకు మానవాళియే కారణమని, పర్యావరణం పరిరక్షించడంలో ప్రతి మనిషి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తి చెట్లు పెంచినప్పుడు పర్యావరణాన్ని కాపాడిన వారవుతామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి. హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, రామకృష్ణ, ప్రతినిధులు గీతారెడ్డి, రాగి స్వప్న, నాగేంద్ర, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలను పరిశీలించిన తహసీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్



**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** ఉప్పల్ తహసీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్ శనివారం పోలింగ్ స్టేషన్ 396లోని ప్రాంతాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఓటర్ల జాబితాలను సమగ్రంగా పరిశీలించారు. ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రస్తుత ఓటర్ లిస్ట్‌లోని 40 సంవత్సరాల పైబడిన ఓటర్లందరి వద్దకు ఇంటింటికి వెళ్లి వారి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఎం, అలివేలు, స్వాతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

# 40 ఏళ్లకు పైబడిన ఓటర్ల వివరాలు సేకరించండి

**- బీఎల్ ఓలు సూపర్ వైజర్లు విధిగా ఈకార్యక్రమంలో పాల్గొనాలి**

**- ఉప్పల్ తహసీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్ ఆదేశాలు**



**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** ప్రతి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ ఓ), సూపర్ వైజర్లు తన పరిధిలో పోలింగ్ స్టేషన్ల ప్రాంతాల్లో ప్రస్తుత ఓటరు జాబితాలోని 40 ఏళ్లకు పైబడిన ఓటర్లందరి ఇళ్లకు వెళ్లి వారి వివరాలు సమగ్రంగా సేకరించాలి అని ఉప్పల్ తహసీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్ ఆదేశించారు. శనివారం ఉప్పల్ లోని తన కార్యాలయంలో ఉప్పల్ తహసీల్దార్ ఫూల్ సింగ్ చౌహాన్ ప్రతి బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ ఓ), సూపర్ వైజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 362 నుంచి 407 వరకు గల పోలింగ్ స్టేషన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఓటర్ల వివరాల సేకరణ జరగాలని సూచించారు. (బీఎల్ ఓ) సూపర్ వైజర్లు అందరూ విధిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. వివరాలను సమగ్రంగా సేకరించిన అనంతరం నివేదికను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ తహశీల్దార్ శ్రీ పాల్ ఉప్పల్ ఆర్ఐలు ఎం. అశ్విని గౌడ్ ఎ. వీరేంద్ర సాయి, సీనియర్ అసిస్టెంట్ నైదా సర్వేర్ వెంకన్న జూనియర్ అసిస్టెంట్ లు ఎం, అనంత రాములు, సాయినాద్ రెడ్డి, అంజిరెడ్డి, పి. వెంకన్న, ఎం, అలివేలు, వనిత, స్వాతి, బీఎల్ ఓ), సూపర్ వైజర్లు, అటెండర్స్ సత్యనారాయణ సంజీవ, రెవెన్యూ సిబ్బంది, పాల్గొన్నారు,

# ఉప్పల్ చౌరస్తాలో గల వరంగల్, హనుమకొండ యాదగిరిగుట్ట బస్సుల స్టాప్ మార్పు

**- తాత్కాలికంగా ఈ బస్ స్టాప్ నల్ల చెరువు కట్ట సమీపానికి మార్చడం జరిగింది**



**ఉప్పల్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** ఉప్పల్ ప్రాంతంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఉప్పల్ జోనల్ కార్యాలయం ప్రక్కన ఉన్న వరంగల్ హనుమకొండ మరియు యాదగిరిగుట్ట బస్సుల స్టాప్‌ను తాత్కాలికంగా నల్ల చెరువు కట్ట సమీపానికి మార్చడం జరిగింది అని మల్కాజిగిరి నగర పాలక సంస్థ ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ఐ ఏ ఎస్ తెలిపారు. కావున వరంగల్, హనుమకొండ, యాదగిరిగుట్ట వైపు ప్రయాణించ వలసిన ప్రయాణికులందరూ నల్ల చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ స్టాప్ నుండి తమ తమ గమ్యస్థానాలకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది అదేవిధంగా ఆదివారం ఉదయం నుండి ఉప్పల్ రింగ్ రోడ్ లోని వరంగల్ వైపు వెళ్లే రహదారిని తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుంది. ఈ కారణంగా ట్రాఫిక్ మళ్లింపులు ఉండే అవకాశమున్నందున, వాహనదారులు ప్రయాణికులు ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని ప్రయాణించవలసిందిగా సూచించడమైనది ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా పోలీసు శాఖ సంబంధిత అధికారుల సూచనలను పాటించి సహకరించగలరని అన్నారు

# జనగణనలో భాగంగా రేపటి నుంచి సెల్ఫ్-ఎన్యుమరేషన్




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** జనగణన-2027లో భాగంగా తెలంగాణ రేపటి నుంచి సెల్ఫ్-ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, తెలంగాణ డైరెక్టర్ శ్రీమతి భారతీ హోళికెరి తెలిపారు. సెల్ఫ్-ఎన్యుమరేషన్ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈసారి జరుగుతున్న జనగణన ప్రాముఖ్యతను శ్రీమతి భారతీ హోళికెరి వివరిస్తూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జనగణన అని పేర్కొన్నారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న తొలి జనగణన కూడా ఇదేనని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారి కులగణన జరుగుతుండటం కూడా ఈసారి జనగణనలో ప్రత్యేకమని పేర్కొన్నారు. ముఖ్యంగా మొదటిసారిగా జనగణన ప్రక్రియలో ఈసారి సెల్ఫ్-ఎన్యుమరేషన్ ప్రక్రియ పాటిస్తున్నామని, ప్రజలు నేరుగా జనగణనలో పాల్గొనేందుకు ఇది ఒక మంచి అవకాశమని ఆమె చెప్పారు. వెబ్ పోర్టల్ ద్వారా స్వచ్ఛందంగా, సొంతంగా జనగణనకు తమ వివరాలను అందించవచ్చని శ్రీమతి భారతీ హోళికెరి తెలిపారు. సెల్ఫ్-ఎన్యుమరేషన్ అనేది తప్పనిసరి కాదని, కేవలం ప్రజలకు ఒక సౌలభ్యం మాత్రమేనని, దీని వల్ల జనగణనలో డేటా సేకరణ వేగవంతమవుతుందని, క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్లకు పనిభారం తగ్గుతుందని ఆమె చెప్పారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ సహా 16 భాషల్లో పోర్టల్ పనిచేస్తుందని, ఈ పోర్టల్ అత్యంత సురక్షితమైనదని, ఇందులో డేటా సురక్షితంగా ఉంటుందని తెలిపారు. సెల్ఫ్-ఎన్యుమరేషన్ ప్రక్రియకు సంబంధించి ఎలాంటి అనుమానాలు ఉన్నా పోర్టల్‌లో ఉన్న సమాచారం నివృత్తి చేస్తుందని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య 1855 హెల్ప్‌లైన్ నెంబరుకు ఫోన్ చేసి కూడా తెలుసుకోవచ్చని చెప్పారు.

## ఖానాపూర్ గేట్ వద్ద అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలి

**- గ్రామ సర్పంచ్ పులుమామిడి అశోక్**

**- అండర్‌పాస్ కోసం ఎంపీకి వినతిపత్రం**

**చేవెళ్ల ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** ఖానాపూర్ గేట్ ఇంద్రా రెడ్డి నగర్ చౌరస్తా వద్ద ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో అక్కడ అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ఆధ్వర్యంలో నాంచేరి గ్రామ సర్పంచ్ పులుమామిడి అశోక్ గ్రామస్తులతో కలిసి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు రహదారి దాటే సమయంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, అండర్ పాస్ నిర్మాణం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై స్పందించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై శంకర్ గౌడ్ సాయిరాం గౌడ్ రాజలింగం గౌడ్ శ్రవణ్ గౌడ్, హర్షవర్ధన్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## గాజులరామారం సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాక సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ని గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం, మహాదేవపురం, షాపూర్ నగర్, మరియు సురారం డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ నివాసంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలో ముఖ్యమైన రేషన్ కార్డులు, మరియు పేదలకు సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, మరియు ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని తెలిపారు అదేవిధంగా రాబోవు గ్రేటర్ మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అన్ని డివిజన్లో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు, ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు బలంగా పనిచేసే వారికి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం దక్కుతుందని నాయకులను ఉద్దేశించి మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు గాజులరామారం సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జూలపల్లి గ్రామంలో రేషన్ షాప్ సీజ్

**తలకొండపల్లి,ఏప్రిల్25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో అక్రమంగా 20.50 క్వింటాల రేషన్ బియ్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై ఇటీవల గురువారం కేసు నమోదు అయింది. పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని తప్పుదోవ పట్టించే రేషన్ డీలర్ వారి చౌకధర దుకాణాన్ని సీజ్ చేసినట్లు అధికారులు చెప్పారు. ఏళ్ల తరబడి జరుగుతున్న అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసిన గ్రామస్తులు రేషన్ డీలర్‌షిప్‌ను రద్దు చేసి,స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇటీవల గురువారం ఆర్ఐ శ్రావణ్ కుమార్,జీపీవో నర్సింహా 20.50 క్వింటల రేషన్ బియ్యం పట్టుకొని డీలర్ వసంతపై 6ఏ కేసు నమోదు చేసి రేషన్ షాప్‌ని సీజ్ చేసినట్లు వారు తెలిపారు. ఈ విషయం పట్ల గ్రామస్తులు శనివారం ఆనందం వ్యక్తం చేశారు. చాలా కాలంగా జరుగుతున్న ఈ అక్రమ రవాణాకు చెక్ పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సదరు రేషన్ డీలర్





లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని,ఆ స్థానంలో గ్రామంలోని నిరుద్యోగ యువతకు రేషన్ డీలర్‌షిప్ ఇచ్చి ఉపాధి కల్పించాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకు ఐక్యతే మార్గం: ఏఐటీయూసీ, సిపిఐ పిలుపు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి )**మేడేను జయప్రదం చేయాలి కార్మిక హక్కులను కాపాడాలిమేడే (అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ వేడుకలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మరియు సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినం కోసం చేసిన చారిత్రక పోరాటానికి గుర్తుగా మేడేను ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నాం. కార్మికుల హక్కులు, సంక్షేమం, సమాన వేతనం కోసం జరిగిన ఆ పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక కోడ్లు ( లేబర్ కోడ్స్ ) కార్మికుల హక్కులను దెబ్బతీసే విధంగా ఉన్నాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కోడ్ల వల్లపని గంటలు పెరిగే ప్రమాదం ఉంది,కాంట్రాక్ట్ ఉద్యోగాలు పెరిగి శాశ్వత ఉద్యోగాలు తగ్గే అవకాశం ఉంది,ట్రేడ్ యూనియన్ల హక్కులు పరిమితం అవుతున్నాయి,కార్మికులకు లభించే భద్రతా, సంక్షేమ ప్రయోజనాలు తగ్గే పరిస్థితి ఏర్పడుతోంది. ఇవి కార్మిక వర్గాన్ని బలహీనపరిచే చర్యలుగా వారు విమర్శించారు. ఈ నేపథ్యంలో షాపూర్ నగర్‌లో మేడే పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, కార్మికుల ఐక్యతతోనే హక్కులను కాపాడుకోవచ్చని, మేడే స్ఫూర్తిని కొనసాగిస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమాల్లో పాల్గొని మేడేను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి అధ్యక్షత వహించగా నియోజకవర్గం అధ్యక్షులు హరినాథ్ రావ్, ఏఐటీయూసీ నాయకులు నర్సింహా రెడ్డి,కృష్ణ,ప్రసాద్,గురప్ప, మల్లయ్య,లింగయ్య,ప్రవీణ్,అనిల్ నాయకులు, కార్మికులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్కార్ స్థలాలు కబ్జా చేస్తే కటాకటాలపాలే

### --శామీర్ పేట్ తహసీల్దార్ సుచరిత

### -రూ. 50కోట్ల విలువైన 17ఎకరాల 23గుంటల భూమిని కాపాడిన రెవిన్యూ అధికారులు

**శామీర్ పేట్, ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి)** కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా చేసి కమర్షియల్ గా వాడుకుంటున్న భూములను గుర్తించిన శామీర్ పేట్ తహసీల్దార్ సుచరిత స్వాధీన పరుచుకున్నారు. ప్రభుత్వ భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేసి ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేశారు. శామీర్ పేట్ మండలం బొమ్మరాసి పేట్ ప్రాంతానికి చెందిన భూములు సర్వే నంబర్ 416/2లో 10 ఎకరాలు 12 గుంటలు, 417/2 లో 3 ఎకరాల 13 గుంటలు, 429/2 లో 3 ఎకరాల 36 గుంటలు మొత్తం 17 ఎకరాల 22 గుంటల్లో కొందరు నీటి సంపులు ఏర్పాటు చేసి కమర్షియల్ గా వాడుకుంటున్నట్లు రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో తహసీల్దార్ సుచరిత అక్కడి ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. వెంటనే రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వ భూములను గుర్తించి పెన్సింగ్ వేసి హద్దులను ఏర్పాటు చేశారు. ఈ భూముల విలువ సుమారు రూ. 50 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఇలాంటి భూములను భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాల కొరకు వాడుకునే విధంగా అధికారులకు చర్యలు తీసుకోనున్నారు. ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేసినట్లయితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. ప్రభుత్వ భూములను



గుర్తించి స్వాధీనం చేసుకున్నందుకు తహసీల్దార్ సుచరిత ప్రశంసలు పొందారు. తహసీల్దార్ వెంట ఆర్ ఐ రాఘవ, జి పి ఓ ఆంజనేయులు ఉన్నారు.

## ఉషోదయ కాలనీ పార్క్ అభివృద్ధి - ఒక విజయం!



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి )**మన కాలనీ మెయిన్ పార్కు అభివృద్ధి కోసం గత రెండేళ్లుగా మనం చేస్తున్న ప్రయత్నాలు ప్రభుత్వ స్థాయిలో ఇంకా ప్రాసెసింగ్ లోనే ఉన్నాయి. అయితే, ప్రస్తుత వేసవి సెలవుల్లో మన పిల్లలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, మన కాలనీ ప్రెసిడెంట్ సతీష్ బాబు చొరవ తీసుకుని స్పాన్సర్‌షిప్ మరియు సిఎస్ఆర్ యాక్టివిటీ ద్వారా పార్కును సిద్ధం చేయడం హర్షణీయం. ఈ అభివృద్ధిలో పాలుపంచుకున్న దాతలకు ధన్యవాదాలు:వైష్ణవి గ్రానైట్స్: పార్కులో దెబ్బతిన్న చోట కొత్త గ్రానైట్ రాళ్లను వేయించడానికి ముందుకు వచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు. వాకింగ్ టీమ్ (శ్రీనివాస్ గౌడ్ , కడప రమేష్ బృందం): పార్క్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కోసం స్పాన్సర్‌షిప్ అందించి తమ వంతు సహకారాన్ని అందించారు. ప్రస్తుతం జరిగిన/జరుగుతున్న పనులు:?ఇసుక: పార్కు మధ్యలో ఖాళీ అయిన చోట ఒక పెద్ద లారీ ఇసుకను పోయించడం జరిగింది. గ్రీనరీ: కొత్త మొక్కలు నాటడం మరియు గడ్డి (గ్రాస్సింగ్ ) వేయడం ద్వారా పార్కును పచ్చదనంతో నింపారు. పెయింటింగ్: ఇన్ఫ్రాస్ట్రక్చర్ మొత్తానికి కొత్త పెయింట్స్ వేసి సరికొత్త లుక్ తీసుకురాబోతున్నారు. మిగిలిన పనులన్నీ త్వరలోనే పూర్తవుతాయి. కాలనీ క్షేమం కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

## రాష్ట్ర ప్రోటోకాల్ నేతలుగా బాధ్యతలు స్వీకరించిన హెచ్ గోపాల్ రావు, బొంగునూరి కిషోర్ రెడ్డిలకు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి )** నూతనంగా నియమితులైన రాష్ట్ర ప్రోటోకాల్ చైర్మన్ హెచ్ గోపాల్ రావు మరియు రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేటర్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## మాజీ శాసనసభ్యులు ధర్మారావు నీ పరామర్శించిన మాజీ గవర్నర్ దత్తాత్రేయ




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** తెలంగాణలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట డిపో డ్రైవర్ కోల శంకర్‌గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి, చికిత్స పొందుతూ మృతి చెందిన శంకర్ గౌడ్ మృతదేహంతో జరిగిన ధర్నా లో అకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రి గచ్చిబౌలి లోని ఐసియు కి తరలించబడి చికిత్స అందిస్తున్న హనుమకొండ మాజీ శాసనదభ్యులు ఎం.ధర్మా రావు ని హర్యానా మాజీ గవర్నర్, బండారు దత్తాత్రేయ నేడు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# నీళ్ల సమస్య తీర్చిన చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** చైతన్యపురి డివిజన్ లోని మున్సిపల్ కాలనీలో బోర్లు చెడిపోవడంతో కాలనీలో నీళ్ల సమస్య ఉందని కాలనీవాసులు, అధ్యక్షులు శ్రీహరి,నాయకులు నరేష్ తెలుపడంతో సొంత నిధులతో రెండు రోజుల్లో బోర్లు రిపేర్ చేయించి, బటన్ నొక్కికాలనీలో ఉన్నప్రతీ ఇంటికి నీళ్లు అందేలా చర్యలు తీసుకోవడంతో కాలనీ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి సన్మానించి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాలనీ అధ్యక్షులు శ్రీహరి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్,సీనియర్ నాయకులు పురుషోత్తం,పులి కిరణ్, నరేష్,సాయి,వినోద్ కుమార్, శివప్రసాద్,అభిషేక్,ప్రమోద్అజ్జు, తరుణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత



**తలకొండపల్లి, ఏప్రిల్25 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో నీరడి లక్ష్మిదేవి ఆనారోగ్యంతో బాధపడుతూ ఇటివల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం వారికి తక్షణ సహాయంగా 50కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుభాన్,నాయకులు శ్రీశైలం గౌడ్,ఆంజనేయులు గౌడ్,రాచమల్ల భాస్కర్,సుదర్శన్,యాదగిరి,రాము తదితరులున్నారు.

# నర్తన కేళి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి శిక్షణ తరగతులు

**మన దేశ సంస్కృతిలో భాగమే కూచిపూడి నృత్యం**
**మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్,**
**నవ్య భారతి కూచిపూడి శిక్షకురాలు**



**ఎల్బీనగర్, (ప్రజా జ్యోతి ) ప్రతినిధి:** చంపాపేట డివిజన్ పరిధిలోని మాధవ నగర్ కాలనీ, కమ్యూనిటీ హాల్లో నర్తన కేలి ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించే కూచిపూడి నాట్య శిక్షణ మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు నాట్యకురాలు నవ్య భారతి కాలనీలో విద్యార్థినీ విద్యార్థులకు వేసవికాలం శిక్షణ ఏర్పాటు, పూర్వం భరతనాట్యం ఎక్కువగా ప్రాచుర్యంలో ఉండేది నేటి తరానికి దిక్సూచిగా ఉండాలని ఈ కాలనీలో శిక్షణ తరగతులు ఏర్పాటు ఈ కాలనీ విద్యార్థినీ విద్యార్థులు వేసవికాలంలో ఈ శిక్షణ పొంది మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పెంపొందించుకోవచ్చు అనే ఉద్దేశంతో ఏర్పాటు చేశాం పిల్లలలో ఆత్మస్థైర్యం ఆత్మ విశ్వాసం ఆరోగ్యం అన్ని విధాలుగా లబ్ధి చేకూరుతుంద నీ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ వెల్లడించారు నవ్య భారతి మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు 12 గంటల వరకు ప్రతిరోజు ఈ కూచిపూడి శిక్షణ ఏర్పాటు చేస్తున్నాము అని అన్నారు 30వ తారీఖు వరకు కొనసాగుతుంది. కాలనీ విద్యార్థినీ విద్యార్థులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వెల్లడించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,డాక్టర్ ప్రణీత్, యమ్మ భాష పుష్పమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ , మధులస, కమిటీ మెంబర్, సంయుక్త, , హారతి, తదితరులు పాల్గొన్నారు

# ఫార్మాసిటీ జీవో 31, ఫ్యూచర్ సిటీని రద్దు చేయాలి

- మకాం జాతీయ కమిటీ సభ్యులు
- రైతులకు పూర్తి హక్కులు కల్పించాల్సిందే
- నాడు భూములు ఇయ్యొద్దని నేడు లాక్కుంటున్నారు
- నిరవధిక నిరసన దీక్షలో గిరిజన రైతుల ఆవేదన
- దీక్షకు సంఘీభావం తెలిపిన మకాం జాతీయ సభ్యులు
- ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ 8 ఏళ్లుగా రైతుల పోరాటం
- ఇక ముందు రైతుల ఉద్యమానికి అండగా ఉంటాం
- రైతులకు అండగా ఉంటామన్న మకాం జాతీయ కమిటీ



**యాచారం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** నాడు ఫార్మాసిటీ, నేడు ఫ్యూచర్ సిటీ పేరుతో రైతులకు అరిగోస తప్పడం లేదని గిరిజన రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు. మర్లకుంటతండాలో గిరిజన రైతులంతా చేపడుతున్న నిరవధిక దీక్షలు ఏకంగా శనివారం 42వ రోజు కొనసాగగా దీక్షలకు జాతీయ మహిళా రైతుల హక్కుల వేదిక (మకాం) జాతీయ కమిటీ సభ్యులు, పిలుపు స్వచ్ఛంద సంస్థ, చైతన్య మహిళా సంఘం ఇతరులు రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో ఫార్మాసిటీని వ్యతిరేకిస్తూ రైతాంగం, ప్రజలు మొదటినుంచి 8 ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నామని రైతులంతా చెప్పారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలు కోదండ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, బట్టి విక్రమార్క, మల్రెడ్డి రంగారెడ్డి రైతుల పోరాటాలకు మద్దతుగా ఉంటూనే పాదయాత్రలో పాల్గొన్నారని చెప్పారు. ఈ క్రమంలో ఎట్టి పరిస్థితిలోనూ భూములు ఇవ్వొద్దని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అండగా ఉంటామని హామీ ఇచ్చారని తద్వారా ఫార్మ జీవో రద్దు చేస్తామని భూములు కాపాడుతామని హామీలు ఇచ్చారని చెప్పారు. కాంగ్రెస్ నేతల హామీలన్నీ నీటి మూటలకే పరిమితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని పోలీసు బలగాలను మోహరింపజేసి భూములు ఇయ్యాల్సిందేనని లేకుంటే లాక్కుంటామని ఆందోళనకు గురి చేస్తున్నారని చెప్పారు. రైతులకు కోర్టు నుంచి స్టే ఉందని కొన్ని కేసుల్లో అవార్డులు రద్దయ్యాయని అయినా సరే చట్ట వ్యతిరేకంగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే దాదాపు 40 రోజులుగా నిరవధిక దీక్షలు కొనసాగిస్తున్నామని చెప్పారు. రైతుల సమస్యలు తెలుసుకున్న ఆశలత, జనార్ధన్ పలువురు మాట్లాడుతూ ఫార్మాసిటీ జీవో 31, ఫ్యూచర్ సిటీరద్దు చేయాలని, గ్రీన్ ఫీల్డ్ ఫీల్డ్ రోడ్డును వెంటనే నిలిపివేయాలని, రైతుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలని, రైతులకు రిజిస్ట్రేషన్ తో పాటు పూర్తి హక్కులు కల్పించాలన్న ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. రైతులకు తమ మద్దతు పూర్తిగా ఉంటుందని ఇక ముందు రైతులు, కూలీలు చేపట్టే ఉద్యమంలో భాగస్వాములమవుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కురిమిద్ద సర్పంచ్ శ్రీవిద్య, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ గ్రామాలలో నిబంధనలు పాటించాలి

- ఫ్యూచర్ సిటీ అధికారులు స్నేహ, ఏపీఓ లక్ష్మీనారాయణ
- ఫ్యూచర్ సిటీ లేఔట్ బిల్డింగ్ నిబంధనలపై అవగాహన
- పంచాయతీ కార్యదర్శులతో సమావేశం



**యాచారం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** ఫ్యూచర్ సిటీ డిప్యూటీ డైరెక్టర్ స్నేహ, ఏపీఓ లక్ష్మీనారాయణ ఫ్యూచర్ సిటీ అధికారులు పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీఓ శ్రీలత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఫ్యూచర్ సిటీ డిప్యూటీ డైరెక్టర్ స్నేహ, ఏపీఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఫ్యూచర్ సిటీలో విలీనమైన గ్రామాలలో లేఅవుట్ బిల్డింగ్ నిర్మాణాల నిబంధనలపై అవగాహన కల్పించారు. లే అవుట్ బిల్డింగ్ నిర్మాణాలపై కచ్చితంగా నియమ నిబంధనలు పాటించేలా చూడాలని చెప్పారు. తప్పనిసరిగా విలీనమైన గ్రామాలలో నియమ నిబంధనలు అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# కేటీఎమ్ నుండి సరికొత్త 390 డ్యూక్ మరియు 390 అడ్వెంచర్



**బంజారాహిల్స్,ఏప్రిల్25(ప్రజాజ్యోతి) :** కేటీఎం తన ప్రఖ్యాత 390 శ్రేణిని విస్తరిస్తూ కొత్త 350 సీసీ ఇంజిన్ వేరియంట్లను ప్రకటించింది. కేటీఎం 390 డ్యూక్, కేటీఎం 390 అడ్వెంచర్ మోడళ్లలో మోడళ్లలో ఈ కొత్త వేరియంట్లు ప్రవేశపెడుతున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే షార్ప్ డైనమిక్స్, ఆధునిక టెక్నాలజీ, శక్తివంతమైన పనితీరు కారణంగా ఈ మోడళ్లు మార్కెట్లో ప్రత్యేక గుర్తింపు పొందాయని చెప్పారు. ఇప్పుడు 350 సీసీ వేరియంట్ల ద్వారా మరింత మంది రైడర్లకు ఈ మోటార్ సైకిళ్లను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. కొత్త వేరియంట్లు 18 శాతం జీఎస్టీ బ్రాకెట్లోకి రావడం వల్ల ధర తగ్గినా, మోటార్సైకిళ్ల ప్రధాన లక్షణాల్లో ఎలాంటి మార్పులు ఉండవని స్పష్టం చేశారు. దీనివల్ల తక్కువ ఎంట్రీ ధరతోనే ప్రీమియం అనుభవాన్ని వినియోగదారులు పొందగలరన్నారు. ఈ విస్తరణపై సంస్థ ప్రతినిధి మణిక్ నంగియా మాట్లాడుతూ.. 390 శ్రేణి దేశంలో అత్యంత ఆకర్షణీయమైన మోటార్సైకిళ్లలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. 350 సీసీ వేరియంట్ల ద్వారా జీఎస్టీ ప్రయోజనాన్ని నేరుగా వినియోగ దారులకు అందిస్తున్నామని, దీని ద్వారా మరింత మంది రైడర్లకు కేటీఎం పనితీ రు చేరువ అవుతుందని చెప్పారు. ఈ నిర్ణయం 390 కమ్యూనిటీని విస్తరించ డమే కాకుండా, కొత్త కస్టమర్లను ఆకర్షించే దిశగా కీలక అడుగుగా భావిస్తున్నామని సంస్థ పేర్కొంది.

# బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా రవీందర్

**యాచారం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా మండలంలోని మొండి గౌరెల్లి కి చెందిన తాండ్ర రవీందర్ నియమితులయ్యారు. ఈ మేరకు మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మండల అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి చేసిన కృషిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు రవీందర్ తెలిపారు. తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, తన నియామకంలో కీలక పాత్ర పోషించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు బాషా, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, జిల్లా అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహా రెడ్డి కి ఇతరులకు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.



# కూకట్‌పల్లి ఎమ్మెల్యేపై నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ సవాల్

**- 10 సంవత్సరాల హోయంలో కూకట్ పల్లి కి నువ్వు చేసింది శూన్యం**

**- కూకట్ పల్లి లో 90% అభివృద్ధి అని చెప్పిన నీవు చేసిన చెప్పుకోదగ్గ ఒక్క ప్రాజెక్టు కూకట్ పల్లి లో చూపించు...**

**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై ధ్వజమెత్తిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూకట్ పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధానంగా ఇటీవల ప్రజా పాలన ప్రగతి నివేదిక విషయంలో రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించడం విమర్శించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి లోని చిరు వ్యాపారులపై కపట ప్రేమ చూపిస్తున్న నువ్వు మీ హయాంలో చిరు వ్యాపారాలను ఎందుకు పట్టించుకోలేదని, ఐడియల్ లేకు వద్ద ఉన్న 40 మంది చిరు వ్యాపారాలని మీ హోయంలో ఎందుకు లేపేసారని ప్రశ్నించారు. మీ హయాంలో వారికి పది ఎకరాలు ఇప్పించి మార్గం చూపించకపోయినా నువ్వు మాట్లాడే అర్హత లేదని అన్నారు. కూకట్ పల్లి లో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చాలా స్ట్రాంగ్ గా ఉందని, దాదాపు నియోజకవర్గ స్థాయిలో 11 నుంచి 120 మందికి పదవులు ఇప్పించామని, టెంపుల్ కమిటీలు వేసుకొని కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తోంది అని తెలిపారు. కూకట్ పల్లి అభివృద్ధికి అన్ని రకాల సహకరిస్తూ, కూకట్ పల్లి డిగ్రీ కాలేజీకి దాదాపు రెండున్నర కోట్ల కలెక్టర్ ఫండు ఇతర ఫండ్ తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామని ఇంటర్ నుండి పిజి కాలేజ్ వరకు అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. అలాగే మీ హయాంలో శిలాఫలకం వేసిన 100 పడకల ఆసుపత్రి పని జరుగుతుందని త్వరలోనే అది పూర్తి చేస్తామని తెలిపారు. క్రీడల కోసం పార్కులు ఏర్పాటు చేస్తున్నామని మీలాగా కల్లబొల్లి కబుర్లు చెప్పి మేము పక్కకు పోవట్లేదు అని తెలిపారు. మీ హయాంలో ఒక్క గుడికి ఒక్కొక్క ఓనర్ మాజీ కార్పొరేటర్ మూడు గుడులకు ఇంచార్జ్, కూరగాయల మార్కెట్ కోసం ఏర్పాటుచేసిన భవనాల్లో ఎస్పీ నగర్ కావచ్చు, సిక్స్త్ ఫేస్, నైన్త్ పేస్ లలో ఏర్పాటు చేసిన మార్కెట్లలో మీ అనుచరులతో కబ్జా చేయించింది నిజం కాదా, మీ హయాంలో ఐడిఎల్ ల్యాండ్ అన్యాక్రాంతమైందని హానర్ హోమ్స్ లో మీకు ఇల్లు ఎలా వచ్చాయని ఆయన ఎమ్మెల్యే ని ప్రశ్నించారు. పొద్దున లేస్తే సీఎం మీద విమర్శలు చేస్తా నీకు ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా అభివృద్ధి చేసిన నల్లచెరువు పై రెండున్నలకల ధోరణి కరెక్ట్ కాదని స్టేజ్ పైన ఒక మాట స్టేజి దిగాక ఒక మాట మాట్లాడటం నీ విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. మూసాపేట జంక్షన్ లో 170 కోట్లతో ఫ్లైఓవర్ నేర్పిస్తున్నామని అలాగే జేఎన్టీయూ స్కైవాక్ కూడా పని జరుగుతుందని తమ ప్రభుత్వంలో అభివృద్ధి దూసుకుపోతుందని ఆయన తెలిపారు. ఎంతసేపటికి అధికారులను భయపడటం బెదిరించి వారితో పని చేయించుకోవడం కరెక్ట్ కాదని తెలిపారు. 90 శాతం అభివృద్ధి చేస్తే ఎక్కడా ఏమీ కనిపించట్లేదని ఆయన ఎద్దేవా చేశారు. బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణం లో సైతం ని ప్రమేయం ఏమీ లేదని అప్పటికి ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ, సర్వే సత్యనారాయణ కృషి వల్ల వచ్చిందని ఆయన అన్నారు. కెపిహెచ్బి ఫ్లైఓవర్ కట్టినప్పుడు నువ్వు ఏ పార్టీలో ఉన్నావో గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఎన్టీఆర్ స్కూల్ పేరుతో పందు వసూలు చేసి ఎక్కడ ముందుకు జగన్ పరిస్థితి నీ హోయంలో జరగలేదా అని ప్రశ్నించారు. ఎంతసేపు ప్రభుత్వం ప్రభుత్వ అధికారుల మీద పడి ఏడవటం తప్పితే నువ్వు చేసేది ఏమీ లేదని అన్నారు. గత హయాంలో కెపిహెచ్బిలో చాపల మార్కెట్ ఏర్పాటు చేస్తే ఆ దుకాణాలు ముదిరాజు సోదరులకు కాకుండా మీ అనుచరులకి ఇప్పించి అద్దెలు వసూలు చేసేది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. రైతు బజార్లో దుకాణాలు ఏఎంసి లో ఎలా చేసిన దుకాణాలు ఎవరి పేరు మీద ఉన్నాయో బయటకు తీస్తామని అని తెలిపారు. కూకట్ పల్లి లో అక్రమ నిర్మాణాలకి ఆధ్యుడివి నీవు కావా ఇప్పుడు నీ ఆత్మ కడుతున్న కెపిహెచ్బి భువనవిజయం బిల్డింగ్ ని కూల్చేదామా అంటూ ఆయనకు సవాల్ విసిరారు. చిరు వ్యాపారులపై కపట ప్రేమ చూపిస్తున్న నువ్వు గతంలో వారికి చేసింది శూన్యం అని కేవలం నీ అనుచరుల మనుగడ కోసమే నువ్వు మాట్లాడుతున్నామని ఆయనపై విరుచుకుపడ్డారు. మా కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మూడు కార్పొరేషన్లతో ప్రజలకు చేరువై వారికి సేవ చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని తెలిపారు. అంతెందుకు గోపాల్ నగర్ లో కనీసం పార్కు లేదని నువ్వు 10 సంవత్సరాల్లో పార్క్ ఎందుకు ఇప్పించలేకపోయావని ప్రశ్నించారు. తమ హయాంలో హైడ్రా ద్వారా 3,300 గజాల స్థలంలో పార్క్ ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మీ ఇంటికి కూతవేటు దూరంలో ఉన్న స్వాన్ లేక్ పక్కన నాలాతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ పది సంవత్సరాల్లో ఏమీ ఎందుకు చేయలేకపోయావని బండి రమేష్ ప్రశ్నించారు.

## ప్రమాదవశాత్తు కాలు జారిపడి చికిత్సా పొందుతూ వ్యక్తి మృతి



**తలకొండపల్లి, ఏప్రిల్25 (ప్రజాజ్యోతి);** ప్రమాదవశాత్తు కాళు జారిపడి చికిత్సా పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో చోటుచేసుకుంది స్థానికతలకొండపల్లి ఎస్ఐ కే. శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం చంద్రధన గ్రామానికి చెందిన మైసగల్ల యాదయ్య(56) అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల బుధవారం ఇంటిదగ్గర మెట్లు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోగా ముక్కుకు మరియు దవడకు బలమైన గాయాలు అయినట్లు వారు తెలిపారు. వెంటనే 108 అంబులెన్స్‌లో కల్వకుర్తిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సా కోసం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . చికిత్సా పొందుతూ శుక్రవారం రాత్రి మరణించినట్లు పేర్కొన్నారు. మృతుడు తమ్ముడు కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కే. శేఖర్ తెలిపారు..

## చెరువుల శుద్ధి పనుల్లో వేగం... ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

**కొత్తచెరువులో గుర్రపు డెక్క, జలకుమ్మరి తొలగింపుపై మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణ**



**అల్వాల్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ పరిధిలోని కొత్తచెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కతో పాటు విస్తరించిన జలకుమ్మరి తొలగింపు పనులను మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. సాజిద్, ప్రేమ్, యాదగిరి, ఆదిత్య, సీను తదితరులు ఆమెతో పాటు పాల్గొన్నారు. చెరువులో నియంత్రణ లేకుండా పెరిగిన జలకుమ్మరి, గుర్రపు డెక్క కారణంగా నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీంతో స్థానిక ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశమున్నందున ఈ తొలగింపు చర్యలు అత్యవసరమని తెలిపారు. పరిశీలన సందర్భంగా కాంట్రాక్టర్‌కు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు పర్యావరణ పరిశుభ్రత కాపాడటంలో ఇలాంటి చర్యలు కీలకమని పేర్కొన్నారు.

# 5 కోట్ల నిధులతో బిటి రోడ్డు శంకుస్థాపన

**- చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య**

**- గ్రామాల అభివృద్ధికి బలమైన రహదారులే పునాది**



**షాబాద్, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి)** షాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామం నుండి మాచనపల్లి గ్రామం వరకు 5 కోట్ల నిధులతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో రహదారుల నిర్మాణం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ రహదారి వలన చుట్టూ ప్రక్కల 5 గ్రామాలకు రహదారి సమస్య తీరిందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అని అన్నారు. ఈ బిటి రోడ్డు నిర్మాణంతో పోతుగల్ -- మాచనపల్లి గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ పామేన నర్సింలు, ఉప సర్పంచ్, నేరెట్ల సావిత్రి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేదింటి నిర్మాణాలకు ఉప్పల ట్రస్ట్ సేవలు అభినందనీయం



**తలకొండపల్లి ఏప్రిల్25 (ప్రజాజ్యోతి):** పేదింటి నిర్మాణాలకు ఉప్పల ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్ ముదిరాజ్‌లు అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మార్చ రమేష్ యొక్క అసంపూర్తి ఇంటి నిర్మాణంలో భాగంగా ఆర్థిక స్థోమతతో బాధపడుతున్న విషయాన్ని తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ ద్వారా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌కు వివరించారు. వెంటనే ఆయన స్పందించి శనివారం తమ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదింటి ఫినిషింగ్ కొరకు సిమెంట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి గ్రామ వార్డు సభ్యులు ఇటమోని వెంకటేష్ యాదవ్, తుమ్మ నరసింహా, పోతుగంటి కుమార్, రవికుమార్, పద్మ విఠల్, కటుమల మధు, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం నమోదుతో జనగణనకు శ్రీకారం

**- మున్సిపల్ కమిషనర్ వెంకటేశం**

**- చేవెళ్లలో 2027 జనాభా లెక్కలపై అవగాహన**



**చేవెళ్ల, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** 2027 జనగణన కార్యక్రమంలో భాగంగా స్వయంనమోదు (సెల్ఫ్ ఎన్యూమరేషన్) ప్రక్రియను ప్రారంభించినట్లు చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు. ప్రజలు తమ ఇంటి వివరాలను తామే నమోదు చేసుకునే విధంగా ఈ ప్రక్రియను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 26 నుంచి మే 9 వరకు ప్రజలు మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా అధికారిక వెబ్‌సైట (https://se.census.gov.in) తో లాగిన్ అయి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. నమోదు సమయంలో కుటుంబ యూనిక్ ఐడీ నంబర్ తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. మే 11 నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి నమోదు చేసిన వివరాలను పరిశీలిస్తారని తెలిపారు. ప్రజలు ఎలాంటి పొరపాట్లు లేకుండా సరైన వివరాలు నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, విద్యా సంస్థల సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఈ స్వయం నమోదు ప్రక్రియలో పాల్గొనేలా చూడాలని కమిషనర్ కోరారు.

# నేడు గౌతాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం

**-ఉదయం 8 నుండి 12 గంటల వరకు మరమ్మత్తు పనులు**

**-విద్యుత్ శాఖ డిఈ భానుప్రసాద్**



**తాండూరు ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం గౌతాపూర్ సబ్ స్టేషన్ 33/11 కె.వి విద్యుత్ సరఫరాను నాలుగు గంటలపాటు నిలిపి వేస్తున్నట్లు తాండూరు సబ్ డివిజనల్ డిఈ భాను ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామ శివారులోని సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు వినియోగ దారులకు తెలియజేయునది ఏమనగాగౌతాపూర్ సబ్‌స్టేషన్‌లో కొత్త ఏర్పాటు చేయనున్న బ్రేకర్ ఎక్స్ టెన్షన్ పనులు నిర్వహించ బడుతున్నందున నేడు అనగా 26 ఏప్రిల్ 2026 ఆదివారం నాడు విద్యుత్ సరఫరా ను ఉదయం 08 గంటల నుండి 12 గంటల వరకు పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. దీంతో సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు, వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు

## జనాభా గణన 2027 లో భాగంగా ఇండ్ల జాబితా



**దౌల్తాబాద్ ఏప్రిల్, 25(ప్రజాజ్యోతి):** ఇండ్ల గణన నిమిత్తం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల తహసిల్దారు గాయత్రి ఎన్యూమరే టర్లకు, సూపర్వైజర్లకు తగు సూచనలు చేశారు. నివాస, నివాసేతర, వాణిజ్య లేదా ఇతరత్రా ప్రతి భవనం మరియు గణన గృహాన్ని సందర్శించి , ఏ ఒక్క ఇల్లుని వదలకుండా ప్రతి ఇంటిని లెక్కించాలని, కుటుంబ సభ్యులను గౌరవంగా పలకరించి నోటిఫై చేయబడిన 34 ప్రశ్నలు అడిగి, యజమాని ఇచ్చే సమాధానాలు మాత్రమే నమోదు చేయాలని, మొబైల్ యాప్ లో ఎప్పటికప్పుడు సమాచారాన్ని నమోదుచేసి, సింక్ చేయాలని తెలిపారు. తర్వాత ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు దౌల్తాబాద్ గ్రామంలో గల కొన్ని ఇండ్లకు వెళ్లి నమూనా ఇండ్ల గణన చేశారు. కుటుంబ సభ్యులతో వ్యవహరించే తీరు, ప్రశ్నలు అడిగి సమాచారాన్ని సేకరించడం, ట్రైనింగ్ మొబైల్ యాప్ లో నమోదు చేశారు. ఆ తర్వాత తరగతి గదిలో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు తహసిల్దారు చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.

## ఆధార్ కేంద్రం ప్రారంభం

**మండల ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలి**

**సర్పంచ్ వెంకటేష్ మహారాజ్**



**బషీరాబాద్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** మండల ప్రజలందరూ ఆధార్ సేవలను వినియోగించుకోవాలని సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రం లోని ఇండియన్ పోస్టల్ కార్యాలయం నందు సబ్ పోస్ట్ మాస్టర్ రవి శర్మ, ఆధార్ ఆపరేటర్ జీ వంశీ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు నవీకంణ కేంద్రాన్ని శనివారం సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్డేట్, పేరు, చిరునామా, జనన తేదీ మార్పు, డాక్యుమెంట్ అప్డేట్, మొబైల్ నెంబర్, ఈమెయిల్ అప్డేట్ యుఐడి నిర్ణయించిన చార్జీలు మాత్రమే వర్తిస్తాయని అన్నారు. ఆధార్ దిగడానికి వచ్చిన ప్రజలకు మంచి సేవలు అందించి విధి నిర్వహణలో పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని ఆధార్ ఆపరేటర్ వంశి కి సూచించారు. ఈ చక్కటి అవకాశాన్ని బషీరాబాద్ మండల ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లకు కీలక సూచనలు -- వెంటనే వివరాలు ధృవీకరించండి: 13వ వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్

**- ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటు రక్షణకు చర్యలు తీసుకోవాలి**

**పరిగి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని ఓటర్లందరూ తమ ఓటు హక్కును కాపాడుకోవడానికి అవసరమైన వివరాలను వెంటనే ధృవీకరించుకోవాలని 13వ వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా 2002 ఓటర్ జాబితా తోపాటు ప్రస్తుత ఎస్ఎస్ఆర్ (2025) మ్యాపింగ్, అదనపు ప్రోజెనీ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, ఓటర్లు ముందుగా సంబంధిత రీడిఎఫ్ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకుని 2002 ఓటర్ జాబితాలో తమ పేరు, తండ్రి పేరు వివరాలను తనిఖీ చేసుకోవాలని సూచించారు. పేరు ఉన్న పక్షంలో క్రమ సంఖ్యను గుర్తించి తమ పరిధిలోని బూత్ లెవల్ ఆఫీసర్ (బిఎల్ఒ)కు అందజేసి మ్యాపింగ్ ఆయాడ్ ప్రోజెని ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే ఓటు తొలగించే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. "మీ ఓటు -- మీ హక్కు" అనే భావనతో ప్రతి ఒక్కరూ తమ ఓటును పదిలం చేసుకోవాలని కౌన్సిలర్ పిలుపునిచ్చారు.



# ప్రతి తండా, గ్రామానికి బీటీ రోడ్లు -- ఎమ్మెల్యే టీఆర్ఆర్

**-పరిగి నుండి షాద్నగర్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే టీఆర్ఆర్**

**పరిగి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):**పరిగి నుండి షాద్నగర్ వరకు జరుగుతున్న నాలుగు లైన్ల రహదారి పనులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, వేగంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి నుండి షాద్నగర్ వరకు గతంలో సింగిల్ రోడ్డు ఉండగా దానిని డబుల్ రోడ్డు చేసి, ప్రస్తుతం నాలుగు లైన్లుగా విస్తరించే పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పరిగి - వికారాబాద్ వరకు నాలుగు లైన్ల రహదారి పనులు కొనసాగుతున్నాయని, లాల్ పహాడ్ నుండి చిట్టెంపల్లి వరకు డబుల్ రోడ్డు, గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు డబుల్ రోడ్డు పనులు జరుగుతున్నాయని వివరించారు. నంచర్ల నుండి రాఘవపూర్ వరకు కూడా డబుల్ రోడ్డు గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేయించడం జరిగిందని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు పరిగి మీదుగా రానున్నాయని, ఒఆర్ఆర్ నుంచి షాబాద్ -- సయ్యద్పల్లి -- మైలారం -- బొంరాస్ పేట్ మీదుగా కోస్గి వరకు కొత్త రహదారి ఏర్పడనున్నదని తెలిపారు. ఈ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. గత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదాలు పెరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎక్కువయ్యాయని అన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక శ్రద్ధతో అసెంబ్లీ, సచివాలయంలో మంత్రులు, ముఖ్యమంత్రిని తరచూ కలుస్తూ పరిగి నియోజకవర్గానికి నాలుగు వైపులా రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి తండాకు బీటి రోడ్లు వేయడానికి ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుంచినట్లు తెలిపారు. వచ్చే రెండు సంవత్సరాల్లో అన్ని గ్రామాలకు బీటి రోడ్లు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# మటన్, చికెన్, ఫిష్ వ్యర్థాల సేకరణ టెండర్ రద్దు

**-వెల్లడించిన మున్సిపల్ కమిషనర్**




**తాండూరు ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పురపాలక సంఘం పరిధిలో కొనసాగుతున్న మటన్, చికెన్, ఫిష్ దుకాణాల నుండి వెలువడుతున్న వ్యర్థాల సేకరణకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఇట్టి వేలం పాట నియమా నిబంధనలు పాటించని నిర్వాహకుల హక్కులను రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ శాఖ కార్యాలయం ద్వారా అధికార ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 07న తాండూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చికెన్, మటన్, ఫిష్ వ్యర్థాలను సేకరించి ఇతర ప్రాంతానికి రవాణా చేయుటకు హక్కులు కల్పించి సైంటిఫిక్ డిస్పోజల్ ఏజెన్సీల నియామకం కొరకు నిర్వహించబడిన బహిరంగ వేలం ను రద్దు చేయడం జరిగిందని వెల్లడించారు. బహిరంగ వేలం పాట యందు పాట పాడిన మొదటి పాట దారుడైన ఎండి. హమీద్, రెండో పాటదారుడైన అబ్దుల్ రహీంలు బహిరంగ వేలం పాట ప్రకటన నియమ నిబంధనల ప్రకారం చెల్లించవలసిన డబ్బులు గడువులోపు చెల్లించబడలేదని తెలియపరుస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తదుపరి ఇట్టి బహిరంగ వేలం పాట వచ్చే నెల మే 05 న అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఇట్టి విషయాన్ని తెలియజేస్తూ మున్సిపల్ కార్యాలయంలోని నోటీష్ బోర్డుపై ప్రదర్శించడం జరిగిందన్నారు. ఆసక్తి కలిగిన ఏజన్సీలు సంబంధిత ఆదికృత కంపెనీ యొక్క వివరములతో నిబంధనలను అనుసరించి వేలంలో పాల్గొనుటకు కోరనైనదని తెలిపారు.

# దిశా దశ లేని పార్టీని ఎవరు నమ్మరు!

**-అది టిఆర్ఎస్ కాదు రంగుల పార్టీ**

**-బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి**

**తాండూరు ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :-** దిశా దశ లేని కొత్త రాజకీయ పార్టీని ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని అది మునిగిపోయే నావ అని తాండూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి విమర్శించారు. మా నాయకుడు కెసిఆర్ కూతురు కావుననే గౌరవించాం అంతేకానీ ఆ నాయకత్వాని ఎవరు స్వీకరించడానికి సిద్ధంగా లేరని కొట్టి పారేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి ఆ మూడు రంగులు అద్దుకొస్తున్న మాయదారి పార్టీ నిలువదని చెప్పారు. రాజకీయ కురువృద్ధుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్థాపించిన బిఆర్ఎస్ పార్టీకి ఏదీ ప్రత్యామ్నాయం కాదని చెప్పారు. మూడు అక్షరాలు కలిసినంత మాత్రాన ఆ పార్టీ వైపు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నెత్తి కూడా చూడరని చెప్పారు. వమూడు రంగులతో వచ్చిన పార్టీ మూడు నాళ్ళు మాత్రమే ఉంటుందని విమర్శించారు.



# చిన్నారులకు బియంఆర్ బేబీకేర్ కిట్లు

**-మైల్వార్ కాంగ్రెస్ నాయకుడి ప్రోత్సాహం మరువలేనిది**

**-హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**



**బషీరాబాద్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి :-** గ్రామంలో ఓ శిశువుకు జన్మనిస్తే ఆ కుటుంబంలో అంతులేని ఆనందం ఉంటుంది. అదే సంతోషంలో బియంఆర్ కిట్లు తోడైతే ఆ కుటుంబం మరింత ఆనందంగా ఉండేందుకు గాను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సతీష్ కుమార్ ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. అనుకున్నదే తడువుగా శిశువుకు కావలసిన బేబీ కేర్ కిట్లను బియంఆర్ ( తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ) పేరుపై సమానత్వం చాటుకునేలా గ్రామంలో ఏ శిశువు జన్మించిన ఆ కుటుంబానికి పది రకాల ఖరీదైన మెడికల్ కిట్లను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో ఆ ఇంటిలో శిశువు జననం తో పాటు బేబీ కేర్ కిట్ వస్తుందనే ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కాంగ్రెస్ పార్టీలో కీలకమైన వ్యక్తిగా అందరి ఆప్యాయతలు పొందుతున్న మైల్వార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు సంగిశెట్టి సతీష్ కుమార్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఆదరణ పొందుతుందని చెప్పొచ్చు. ఎలాంటి రాజకీయ పదవులు ఆశించకుండా తనకున్న అభిమానంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శిశు పుట్టిన కుటుంబాలకు ప్రతి నెల 20 వ తేది అనంతరం బాలింతలకు 'బీయంఆర్ బేబీ కిట్లు స్థానిక హెల్త్ కార్యకర్తల సమక్షంలో అందజేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని స్వయంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడంతో సతీష్ కుమార్ తీసుకున్న నిర్ణయానికి ఎమ్మెల్యే అభినందించారు. శిశువు జన్మించిన నాటి నుండి చిన్నారుల సంరక్షణ కోసం హెల్త్ కేర్ కిట్లు ఎంతో ఉపయోగపడుతున్నాయని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తానని కాంగ్రెస్ పార్టీ స్థానిక యువ నాయకుడు సతీష్ కుమార్ పేర్కొన్నారు.

## దొంగతనాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి



**యాచారం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** దొంగతనాల నివారణపై అప్రమత్తంగా ఉండడం అత్యంత ఆవశ్యకమని యాచారం పోలీసులు సూచించారు.
శనివారం పోలీసుల ఆధ్వర్యంలో యాచారం, మల్కిజుగూడలో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని దొంగతనాలను నివారణ చర్యలపై డప్పు చాటింపు వేయించారు. ప్రధానంగా ఎండాకాలం దృష్ట్యా దొంగతనాలు జరిగే అవకాశం ఉందని ఊరికి వెళ్లేటప్పుడు ఇరుగుపొరుగు వారికి సాధ్యమైనంతగా సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు. గుర్తుతెలియని అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండడంతోనే దొంగతనాలను నివారించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో పలువురు పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మొమిన్ పేట్ మండల కేంద్రంలో జరిగిన అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం వికారాబాద్ జిల్లా ద్వితీయ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి,



**మోమిన్ పెట్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )** వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (ఆ౫ఆ౫) ఆద్వర్యంలో ప్రపంచంలో శాంతి కోసం ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు జరుగుతున్న ఈ సమావేశాలు మన జిల్లాలో కూడా జరగడం చాలా సంతోషం.ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన దేశం భారతదేశం.బుద్ధుడు, మహాత్మాగాంధీల శాంతి సందేశం ప్రపంచానికి మార్గదర్శనం.వేల సంవత్సరాల నాడే శాంతి సందేశాన్ని తీసుకుని బౌద్ధ మతం ఇతర దేశాలలో ఆదరణ పొందింది.మహాత్మాగాంధీ గారు అహింస అనే ఆయుధంతో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాదించారు.మొదటి నుండి మనది పరమత సహనం కల దేశం. ఇన్ని వేల సంవత్సరాలలో భారతదేశంపై అనేక దండయాత్రలు జరిగాయి, కాని మనదేశం నుండి ఎవ్వరు, ఎప్పుడు కూడా ఇతర దేశాలపై దండయాత్రలు, యుద్ధాలు చేయలేదు.హిందూ ధర్మంలో కూడా శరణు వచ్చిన, సహాయం కోరి వచ్చిన శత్రువులను కూడా క్షమించాలని సూచించారు.గతంలో యుద్ధాలు సామ్రాజ్యవాదం, రాజ్య విస్తరణ, ఆధిపత్యం కోసం జరిగేవి.నేడు మతం పేరుతో, వ్యాపార అవకాశాల కోసం యుద్ధాలు జరుగుతున్నాయి. ఇది బాదపడే విషయం.దేవుడి దృష్టిలో అందరు సమానమే, అన్ని మతాలు బోధించేది శాంతినే, కానీ కొంతమంది తమ స్వార్థం కోసం దానిని వక్రీకరించి ప్రజలను రెచ్చగొడుతున్నారు. అల్లర్లు సృష్టించబడుతు న్నాయి., యుద్ధాలు చేయిస్తున్నారు. ఇలంటి దోరణి మారాలి.అమెరికా- ఇరాన్, ఇజ్రాయిల్-పాలస్తీనా, రష్యా- ఉక్రేయిన్ యుద్ధాలతో ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అష్టకష్టాలు పడుతున్నారు.ఇరాన్ పై అమెరికా దాడితో చమురు సరఫరా నిలిచిపోయి మన భారతదేశంతో సహా ప్రపంచ వ్యాప్తంగా పెటోల్, డిజిల్, గ్యాస్ అందక సామాన్య ప్రజలు కష్టాలు పడుతున్నారు. ముడి సరుకులు దొరకక పరిశ్రమలు నడవడం లేదు, కార్మికులకు పని దొరకని పరిస్థితి జరుగుతుంది. రష్యా- ఉక్రెయిన్ యుద్ధంతో వంట నూనెల ధరలు పెరిగాయి.చైనా- తైవాన్ మధ్య ఉద్రిక్తత పెరిగితే చిప్స్ కొరత ఏర్పడి ఆటోమొబైల్ పరిశ్రమ స్తంభించింది. ముడి ఉత్పత్తులు దొరకక ఎరువుల తయారీ ఆగిపోతే రైతులు ఇబ్బందులు పడతారు. వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు తగ్గుతాయి, ఆహార సంక్షోభం వస్తుంది.గ్లోబలైజేషన్ తరువాత ప్రపంచంలో ఏ మూల యుద్ధం జరిగినా ఆ ప్రభావం ప్రపంచమంతటా ఉంటుంది.దీనితో ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు..మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలతో జరిగిన అపార నష్టాన్ని ఈ ప్రపంచం చూసింది .యుద్ధాలతో అపార ప్రాణ, ఆస్థి నష్టం జరుగుతుంది. కోట్లాది మంది ప్రజలు అష్టకష్టాలకు గురవుతారు. పర్యావరణం దెబ్బతింటుంది, కరువు కాటకాలు ఏర్పడుతాయి.యుద్ధాలతో సామాన్య ప్రజలు ఇల్లు, వాకిలి వదిలి శరణార్థులుగా వలసలు పోవాల్సిన పరిస్థితి ఉంటుంది. పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుంది.ప్రపంచంలో చాలా దేశాలు అణుబాంబులు తయారు చేసుకున్నాయి. ఒకవేళ అణు దేశాల మధ్య యుద్ధం జరిగితే ప్రపంచం వినాశనం జరుగుతుంది.కొన్ని దేశాలు పేదల కోసం అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయకుండా ఆయుధాలపై ఖర్చు చేస్తున్నాయి. ఈ దోరణి మారాలి. శాంతి స్థాపన జరిగినప్పుడే అంతా బాగుంటుంది. ప్రజలు తమ కుటుంబాలతో సుఖంగా సంతోషంగా ఉంటారు. ప్రపంచంలో శాంతి స్థాపన కోసం కృషి చేస్తున్న ఆ౫ఆ౫ సంస్థను మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.



## ఎలుకగూడెం ఘటనలో రాంరెడ్డి తదితరులను కఠినంగా శిక్షించాలి

**- కొత్తూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల జగన్**



**కొత్తూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** చౌదరిగూడ మండలం ఎలుకగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బందెయ్యపై విచక్షణారహితంగా మారణాయుధాలతో దాడి చేసి గాయపరిచిన అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి తదితర నిందితులపై పోలీసులు కఠినమైన చర్య వెంటనే తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ డిమాండ్ చేశారు. కులం తక్కువ వాడని వివక్ష చూపుతూ గ్రామంలో ఈదమ్మ జాతర జరపకుండా మార్గమధ్యలోనే కుట్ర పూరితంగా అడ్డుకొని మారణాయుధాలతో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి అతని అనుచరులు తెగబడి దాడి చేయడం అవివేకమని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజమని ఎన్నికల్లో తనకంటే తక్కువ కులం వాడు గెలిచాడని కక్షపెంచుకొని ఇలా విచక్షణ రహితంగా దాడులు జరపడం అవమానియా ఘటన ఆయన అభివర్ణించారు.కుల వివక్ష కోసం పాకులాడుతున్న మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి పై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి జైలుకు పంపాలని వెంటనే డిమాండ్ చేశారు. సర్పంచులపై దాడులను ఎంత మాత్రం సహించబోమని ఎర్రోళ్ల జగన్ స్పష్టం చేశారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 181వ అన్నదాన కార్యక్రమం

**హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** చం దానగర్.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 181వ అన్నదాన కార్యక్ర´మం లో ఈ శనివారం చందానగర్ గంగారంలోని హోప్ ఫౌండే షన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి చైర్మన్ విజయ్ కుమార్ ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నాదాన కార్యక్రమంలో సుమారు 2600 లకు పైగా ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అన్న దాన కార్యక్రమంతో పాటు అనేక సేవా కార్యకారమాలు సైతం చేపడుతున్నామని ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి నుండి స్వీయ గణన ప్రారంభం

**ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు పోర్టల్ అందుబాటులో**

**- కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి):** నేటి నుంచి స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ప్రారంభమవుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. ఈ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు కొనసాగుతుందని వెల్లడించారు. జిల్లాలో మొత్తం 2006 హౌస్ లిస్ట్ బ్లాకులకు గాను 1773 మంది ఎన్యుమరేటర్లు, 306 మంది సూపర్వైజర్లు విధుల్లో పాల్గొంటున్నారు. దాదాపు 15 సంవత్సరాల తర్వాత ఈ గణన ప్రక్రియ మళ్లీ నిర్వహించబడుతున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం వికారాబాద్ జిల్లాలో 9,46,109 మంది జనాభా ఉన్నట్లు గుర్తుచేశారు. ప్రజలు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 వరకు వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి స్వీయ నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నమోదు సమయంలో ఓటీపీ ద్వారా లాగిన్ అయ్యి 32 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. స్వీయ నమోదు చేసిన తర్వాత ఇంటికి వచ్చిన ఎన్యుమరేటర్‌కు తమ ఫోన్ నెంబర్ కి వచ్చిన ఎస్ ఇ ఐ డి ని తెలియజేయాలని సూచించారు. ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా భద్రపరచబడుతుందని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు లేదా అదనపు జనగణన అధికారులను సంప్రదించాలని సూచించారు.

